
RNI No :TELTEL2022/83073

# వేద న్యూస్ దినపత్రిక

వరంగల్ | శనివారం | పేజీలు : 4
సంపుటి : 3, సంచిక : 235 | ఆగస్టు 16, 2025 | వెల : రూ.3-00

కృష్ణాష్టమి వేడుకల్లో చిన్నారులదే ప్రత్యేక ఆకర్షణ. కాగా, ఆ సందడిని మరింత ఘనంగా పదిమందికి తెలిసేలా, పలువురికి సంతోషం కలిగేలా చేసేందుకు 'వేద న్యూస్' అవకాశమిస్తున్నది. శ్రీకృష్ణుడు, గోపికల మాదిరిగా ఆయా వేషధారణలో అలంకరించిన మీ చిన్నారుల చక్కటి ఫొటోలను పంపిస్తే.. శ్రీకృష్ణజన్మాష్టమి నాడు 'వేద న్యూస్' తెలుగు దినపత్రికలో ప్రత్యేకంగా ప్రచురిస్తాం. ప్రజలు తమ చిన్నారుల ఫొటోలను 97019 20379 నంబర్‌కు పంపించగలరు. ఫొటోల ఎంపికలో 'వేద న్యూస్' టీమ్‌దే తుది నిర్ణయం.



- ప్రపంచ వేదికపై నిలబెడతాం
- ఆర్థిక భారాన్ని అధిగమించి..
- మనసుంటే మార్గం.. విజన్‌తో ఉన్నత శిఖరానికి స్టేట్
- స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలలో సీఎం రేవంత్
- గోల్కొండ వేదికగా ప్రసంగం






# నం. 1గా తెలంగాణ

**వేద న్యూస్, హైదరాబాద్ ప్రతినిధి :**

రాష్ట్రానికి ఉన్న ఆర్థిక భారాన్ని అధిగమించి ప్రపంచ వేదికపై తెలంగాణను నెంబర్ వన్‌గా నిలబెట్టే వరకు విశ్రమించబోమని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. మనసుంటే మార్గం ఉంటుందన్న సూక్తిని బలంగా విశ్వస్తాను. మాకు సంకల్పం ఉంది. అందుకు అవసరమైన విజన్ ఉంది. ఆర్థిక భారం ఉన్నప్పటికీ శూన్యం నుంచి ఉన్నత శిఖరానికి రాష్ట్రాన్ని తీసుకెళ్లడానికి కృషి చేస్తున్నాం. ప్రజల అండతో లక్ష్యం చేరుకునే వరకు విశ్రమించం..” అని గోల్కొండ వేదికగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా ముఖ్యమంత్రి ఉద్ఘాటించారు. 79 వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా గోల్కొండ రాణిమహల్ లాన్స్‌లో ముఖ్యమంత్రి గౌరవ వందనం స్వీకరించి జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. తెలంగాణ రాష్ట్ర గీతాలాపన, సమ్మాన్ గార్డ్స్ కవాతు అనంతరం రాష్ట్ర ప్రజలను ఉద్దేశించి ముఖ్యమంత్రి ప్రసంగించారు. ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రోజు నుంచి చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ పథకాలతో పాటు తెలంగాణ సమగ్రాభివృద్ధికి భవిష్యత్తు ప్రణాళికను ఆవిష్కరించారు. తెలంగాణను దేశానికే ఆదర్శంగా నిలబెట్టాలన్న లక్ష్య సాధన కోసం పనిచేద్దామని ముఖ్యమంత్రి గారు పిలుపునిచ్చారు. అధికారం చేపట్టిన వెంటనే రాష్ట్రంలో ప్రజాస్వామ్యాన్ని పునరుద్ధరించాం. ప్రజలు, ఉద్యమకారులు, అమరవీరుల ఆకాంక్షలు, ఆశయాలకు అనుగుణంగా విధాన నిర్ణయాలు తీసుకున్నాం. రైతులు, మహిళలు, యువత భవితకు పెద్దపీట వేశాం. సామాజిక తెలంగాణ ఆవిష్కరణకు చారిత్రాత్మక నిర్ణయాలు తీసుకున్నాం. కుల గణనతో బలహీన వర్గాల వందేళ్ల కలను నిజం చేశాం. ఎస్సీ వర్గీకరణతో దశాబ్దాల నిరీక్షణకు తెరదించామని తెలిపారు. అభివృద్ధి, సంక్షేమం అన్న ద్విముఖ విధానంతో ప్రభుత్వం పాలన సాగిస్తోంది. అందరినీ కలుపుకుని అద్భుతాలు సృష్టించే సమ్మిళిత అభివృద్ధి విధానాన్ని ప్రజా ప్రభుత్వం ఎంచుకుంది. పరిపాలనలో పారదర్శకత, అభివృద్ధిలో ఆధునికత, సంక్షేమంలో సరికొత్త చరిత్రను రాస్తూ 20 నెలల కాలంలో తెలంగాణను దేశానికి రోల్ మాడల్‌గా నిలబెట్టామని అన్నారు. ప్రజా ప్రభుత్వం అధికారం చేపట్టే నాటికి రూ. 8,21,651 కోట్ల అప్పులు, బకాయిలు ఉండగా, అందులో రూ. 6,71,757 కోట్ల అప్పు.. ఉద్యోగులు, ఇతర పథకాలకు సంబంధించిన బకాయిలు రూ. 40,154 కోట్లు, ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్, సింగరేణి, విద్యుత్, ఇతర విభాగాలకు చెల్లించాల్సిన బకాయిలు రూ. 1,09,740 కోట్లు ఉండగా, వాటిపై అసలు రూపేణా రూ. 1,32,498 కోట్లు, వడ్డీ రూపేణా రూ. 88,178 కోట్లు మొత్తం కలిపి రూ. 2,20,676 కోట్ల రూపాయల డెట్ సర్వీసింగ్ చేసామని తెలిపారు. పేద ప్రజల ఆహార భద్రతకు భరోసాగా ఉగాది నుంచి సన్నబియ్యం పంపిణీని ప్రారంభించామని 13 వేల కోట్ల రూపాయల వ్యయంతో 3.10 కోట్ల మందికి సన్నబియ్యం పంపిణీ చేపట్టామన్నారు. నిరుపేదల ఆత్మగౌరవాన్ని చాటిచెప్పే పథకంతో పేదల కళ్లలో కనిపించిన ఆనందం, ఆత్మగౌరవం శాశ్వతంగా గుర్తుంటుంది. అలాగే ఈ ఏడాది జూలై నుంచి రాష్ట్ర వ్యాప్తంగా కొత్త రేషన్ కార్డుల పంపిణీ ప్రారంభించామని వివరించారు.వరంగల్ వేదికగా 2022 మే 6 న ఇచ్చిన మాట ప్రకారం రాష్ట్రంలో 25.35 లక్షల మంది రైతులకు 20,616 కోట్ల రూపాయల రుణమాఫీ చేసి కొత్త చరిత్ర సృష్టించాం.

మిగతా 3వ పేజీలో..

# దేశ సేవకు పునరంకితం కావాలి

**- ఎస్పీ మహేష్ బి. గితే**

**వేద న్యూస్, రాజన్న సిరిసిల్ల :**

స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని జిల్లా పోలీస్ కార్యాలయ ఆవరణలో జాతీయ జెండాను ఎగురవేసి జిల్లా ప్రజలకు,పోలీస్ అధికారులకు,సిబ్బందికి స్వాతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపిన జిల్లా ఎస్పీ.ఈసందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.ప్రతీ ఒక్కరూ దేశసేవకు పునరంకితం కావాలన్నారు.స్వాతంత్ర పోరాటాన్ని గుర్తు చేసుకోవడం,భారతదేశానికి స్వేచ్ఛ కల్పించిన త్యాగధనులను స్మరించుకోడం మనందరి బాధ్యత అన్నారు. పోలీసు అధికారులు జాతి సమగ్రత, సమాజంలో శాంతి స్థాపనకు కృషి చేయాలన్నారు. ఎందరో మహానుభావులు త్యాగఫలమే ఈరోజు మనందరం స్వేచ్ఛగా, స్వతంత్రంగా జీవిస్తున్నామని తెలిపారు. మహానుభావుల త్యాగాలను నిరంతరం స్ఫూర్తిగా తీసుకొని ముందుకు వెళ్లాలన్నారు. ఈకార్యక్రమంలో డిఎస్పీ చంద్రశేఖర్ రెడ్డి, సి.ఐ లు,ఆర్.ఐలు ,ఎస్.ఐ లు,పోలీస్ కార్యాలయ సిబ్బంది,పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



# జాతీయ జెండాను ఆవిష్కరించిన ప్రభుత్వ విప్

వేద న్యూస్, రాజన్న సిరిసిల్ల :

దేశ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా క్యాంప్ ఆఫీస్, జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో కలెక్టర్ సందీప్ కుమార్ ఝా జాతీయ జెండాను ఆవిష్కరించి, వందనం చేశారు. జిల్లా పోలీస్ కార్యాలయం ఆవరణలోని మైదానంలో ఏర్పాటు చేసిన స్వాతంత్ర్య వేడుకలకు ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ముందుగా పోలీసుల నుంచి గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం జాతీయ జెండాను ఆవిష్కరించి, వందనం చేశారు. ఈ సందర్భంగా ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ పథకాల వివరాలను వెల్లడించారు. అనంతరం విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. ఉత్తమ సేవలు అందించిన అధికారులు, సిబ్బందికి ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, కలెక్టర్ సందీప్ కుమార్ ఝా, ఎస్పీ మహేష్ బి గితే తదితరులు ప్రశంసా పత్రాలు పంపిణీ చేసి, అభినందించారు. ఉత్తమ ప్రతిభ చూపిన విద్యార్థులను అభినందించారు.



**- లబ్ధిదారులకు కుట్టు మిషన్ల పంపిణీ**

జిల్లాలోని 495 మంది ముస్లిం మహిళలు, ఏడుగురు క్రిస్టియన్ మహిళలకు ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, కలెక్టర్ సందీప్ కుమార్ ఝా, ఎస్పీ మహేష్ బి గితే తదితరులు కలిసి పంపిణీ చేశారు.




# పరిపాలన చేతగాక కేసీఆర్‌పై అభాండాలు

**వేద న్యూస్, హైదరాబాద్ :**

ముఖం బాగా లేక అద్దం పగలగొట్టినట్టు, పరిపాలన చేతగాక కేసీఆర్‌పై అభాండాలు వేస్తున్నారు అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మండిపడ్డారు. మహేంద్ర తోటకూరి రచించిన ప్రజా యోధుడు పుస్తకాన్ని తెలంగాణ భవన్‌లో కేటీఆర్ ఆవిష్కరించి మాట్లాడారు. కరోనా సమయంలో రూపాయి ఆదాయం లేకపోయినా, ఒక్క సంక్షేమ పథకం కూడా ఆగలేదు. రైతుబంధు, కల్యాణలక్ష్మి, పెన్షన్లు, ధాన్యం కొనుగోలు ఆగలేదు. హైదరాబాద్‌లో రోడ్లు కూడా వేశాం. సమర్థవంతమైన నాయకుడు ఉన్నాడు కాబట్టే ఆదాయం లేకపోయినా సంక్షేమాన్ని, అభివృద్ధిని జోడెద్దుల మాదిరిగా పరుగులు పెట్టించాం.

మిగతా 4వ పేజీలో..

# రాజ్‌భవన్‌లో ఎట్ హోమ్.. హాజరైన సీఎం



**వేద న్యూస్, హైదరాబాద్ :**

స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా హైదరాబాద్‌లోని రాజ్ భవన్‌లో గురువారం ఎట్ హోమ్ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి సిఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్కతోపాటు పలువురు మంత్రులు హాజరయ్యారు. ఈ సందర్భంగా గవర్నర్ జిష్ణుదేవ్ వర్మకు మంత్రి వర్గ సహచరులను సీఎం రేవంత్ రెడ్డి స్వయంగా పేరు పేరున పరిచయం చేశారు. అలాగే ఈ కార్యక్రమానికి హాజరైన నేతల వద్దకు వెళ్లి వారిని గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ, సీఎం రేవంత్ రెడ్డి పలకరించారు. ఇక బీజేపీ ఎంపీలు కె. లక్ష్మణ్, కొండా విశ్వేశ్వర్ రెడ్డి తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. బీజేపీ కొత్త అధ్యక్షుడిగా ఎన్నికైన రాంచందర్ రావును సీఎం రేవంత్ రెడ్డి పలకరించారు.

# త్యాగాల చరిత్ర లేని బీజేపీ

**వేద న్యూస్ డెస్క్:**

కాంగ్రెస్ అగ్రనాయకులు సోనియా గాంధీ, రాహుల్ గాంధీల కుటుంబ నేపథ్యంపై తెలంగాణ కాంగ్రెస్ సీనియర్ నేత జగ్గారెడ్డి ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. రాహుల్ గాంధీ కుటుంబం కశ్మీరీ బ్రాహ్మణ కుటుంబమని తెలిపారు. బీజేపీ నేతలు సోనియా, రాహుల్ గురించి



మిగతా 4వ పేజీలో..

వేద న్యూస్

శనివారం ఆగస్టు 16, 2025

# ప్రణవ్ కు యువనేత ప్రశాంత్ జన్మదిన శుభాకాంక్షలు

**వేద న్యూస్, హుజురాబాద్ ప్రతినిధి:**



కాంగ్రెస్ పార్టీ హుజురాబాద్ నియోజకవర్గ ఇన్ చార్జి వొడితల ప్రణవ్ కు యువనేత మద్దుల ప్రశాంత్ పటేల్ జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. శుక్రవారం ప్రశాంత్.. సింగాపురంలోని ప్రణవ్ నివాసానికి వెళ్లి.. ప్రత్యేకంగా జన్మదిన శుభాకాంక్షలు చెప్పారు. ఆయన శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా యువ నేత ప్రశాంత్ మాట్లాడుతూ.. ప్రణవ్ నాయకత్వంలో హుజురాబాద్ నియోజకవర్గం పరిధిలో కాంగ్రెస్ జెండా రెపరెపలాడుతుందని ధీమా వ్యక్తం చేశారు. రాబోయే కాలంలో నాయకుడిగా ప్రణవ్ ప్రజల చేత ఎన్నుకోబడతారని పేర్కొన్నారు.

# కరీమాబాద్ లో ఘనంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలు



**వేద న్యూస్, వరంగల్ టౌన్:**

79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు గ్రేటర్ వరంగల్ 40వ డివిజన్ కరీమాబాద్ లో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. స్థానిక పెద్దలు యువకులతో కలిసి జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. జాతీయ గీతాలను ఆలపించారు. అనంతరం చిన్నారులకు బిస్కెట్స్, చాక్లెట్ల పంపిణీ చేశారు.

# 29 డివిజన్ లో ఘనంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలు



**వేద న్యూస్, వరంగల్:**

డివిజన్ లోనీ పాపయ్యపేట కాలనీలో కాకతీయ యూత్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో జండా ఎగురవేసి జాతీయ గీతాలాపన చేయడం జరిగింది. అనంతరం పిల్లలకు సీట్లు పంపిణీ చేసి వారికి మనకు స్వాతంత్రం ఎలా వచ్చిందో వివరించడం జరిగింది . స్థానికులు,పిల్లలు,పెద్దలతో ప్రతి సంవత్సరం ఇలా జెండా పండుగతో పాటు పలు పలు సామాజిక కార్యక్రమాలు నిర్వహిస్తామని యూత్ అసోసియేషన్ సభ్యులు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో నాగరాజు, కళ్యాణ్ కిషన్, అఖిల్ బబ్లు ,వర్ధన్ బన్నీ సూర్య ,ఆసిఫ్, మరియు యూత్ సభ్యులు స్థానికులు పాల్గొనడం జరిగింది.

# బిసి,ఎస్సి, ఎస్టీ కార్యవర్గం ఎన్నిక

**వేద న్యూస్,బోయినపల్లి:**



రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినిపల్లి మండలం దేశాయిపల్లి గ్రామంలో ఈ రోజు బిసి ఎస్సి ఎస్టీ నూతన కార్యవర్గం శుక్రవారం ఏర్పాటు చేసుకొని అధ్యక్షులు గా మడిశెట్టి గంగయ్య, ఉపాధ్యక్షులు గా కొంకటి దిలీప్, ప్రధాన కార్యదర్శి గా కట్కూరి సుధాకర్, ఉపాధ్యక్షులు గా బుర్గ మోహన్, కొశాధికారి గా బత్తిని అనిల్, కార్యవర్గ సభ్యులు గా కట్కూరి ఆంజనేయులు, కుర్మా రవి, మనోహర్, ముత్తయ్య, తదితరులు లను ఎన్నుకున్నారు. వారు మాట్లాడుతూ నూతనంగా ఎన్నుకున్నందుకు సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు.

# ఘనంగా స్వాతంత్ర దినోత్సవం వేడుకలు

**వేద న్యూస్,వరంగల్ :**



వరంగల్ నగరంలోని లాల్ బహదూర్ కళాశాలలో 79వ స్వాతంత్ర దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ డాక్టర్ అరుణ డిహెచ్ రావు పతాకాన్ని ఆవిష్కరించి మాట్లాడుతూ 79 సంవత్సరాల లో భారతదేశంలో అన్ని రంగాల్లో అత్యంత వేగంగా అభివృద్ధిలో దూసుకుపోతుందని రాబోయే రోజులు ప్రపంచాన్ని శాసించే శక్తి భారతదేశ చేపట్టబోతుందని వివిధ విభాగాల్లో ప్రతిభా కనబరిచిన విద్యార్థులను ప్రత్యేకంగా అభినందించారు. ఎన్సిసి క్యాడేట్స్ విన్యాసాలు అందర్నీ అబ్బురపరిచాయి. మొదట లాల్ బహుదూర్ శాస్త్రి విగ్రహానికి పూలమాల ఎసి ఘనంగా స్వతంత్ర వేడుకలను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు, ఆర్మీ సిబ్బంది, పోలీస్ సిబ్బంది ,విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# ఉత్తమ విద్యార్థులకు నగదు పురస్కారాలు

**వేద న్యూస్, శాయంపేట:**

శాయంపేట మండల కేంద్రంలోని జెడ్పీ హెచ్ ఎస్ బాలుర , బాలికల ఉన్నత పాఠశాలలో పదవ తరగతిలో 2024-25 సంవత్సరంలో ఎక్కువ మార్కులు సాధించిన విద్యార్థిని విద్యార్థులకు శుక్రవారం స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని దాతలు నగదు రూపాయలను అందజేసినారు. మొదటి బహుమతిగా ప్రొఫెసర్ బాసని శంకరయ్య జ్ఞాపకార్థం రూ.5000 లు రంగు సంజయ్ కు బాసని సుబ్రహ్మణ్యం అందజేసినారు. ద్వితీయ బహుమతిగా దిడ్డి సాంబయ్య జ్ఞాపకార్థం వారి కుమారుడు ధిడ్డి రమేష్ రూ.4000 లు గొట్టిముక్కుల సాయి కృష్ణ కి అందజేసినారు. తృతీయ బహుమతిగా ప్రముఖ స్వాతంత్ర సమరయోధుడు కీర్తిశేషులు సామల వీరేశం జ్ఞాపకార్థం వారి కుమారుడు శ్రీ మత్స్యగిరి స్వామి దేవాలయ చైర్మన్ సామల బిక్షపతి సాదు వంశీ కి రూ.3000 లు అందజేసినారు .అలాగే జడ్పీహెచ్ఎస్ బాలికల పాఠశాలలో ప్రథమ బహుమతి నామని అక్షయకు కీర్తిశేషులు బాసని సుదర్శనం జ్ఞాపకార్థం వారి భార్య బాసని అరుణ తరఫున రూ.5000 లు బాసని సుబ్రహ్మణ్యం అందజేసినారు. ద్వితీయ బహుమతిగా దిడ్డి సాంబయ్య జ్ఞాపకార్థం వారి కుమారుడు దిడ్డి రమేష్ రూ.4000 లు సాయి శ్రీ కి అందజేసినారు .తృతీయ బహుమతిగా కీర్తిశేషురాలు సామల రాధమ్మ జ్ఞాపకార్థం వారి కుమారుడు శ్రీ మత్స్యగిరి స్వామి దేవాలయ చైర్మన్ సామల బిక్షపతి రూ.3000 లు ఎండి అమ్రిన్ కి



అందజేసినారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎంలు శ్రీనివాస్, శ్రీలత, మాజీ సర్పంచ్ కందగట్ల రవి ,దిడ్డి ప్రభాకర్ ,అమ్మ ఆదర్శ పాఠశాల చైర్ పర్సన్లు దాసరి కల్పన, కానుగుల కవిత ,ఉపాధ్యాయులు ఉపాధ్యాయినిలు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# మన ప్రజాస్వామ్యం పరిరక్షించుకోవాలి

**వేద న్యూస్, చొప్పదండి:**

79 వ స్వాతంత్ర్య దినోత్సవం వేడుకలను పురస్కరించుకుని చొప్పదండి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో అధికారులు, ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం జాతీయ జెండాను ఆవిష్కరణ చేసారు. అనంతరం అంబేద్కర్ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరై జాతీయ జెండాను ఎగురవేసిన సత్యం తదుపరి మీడియాతో మాట్లాడుతూ ఎందరో మహనీయుల త్యాగఫలం, మరెందరో సమరయోధుల పోరాట ఫలితం ద్వారా సిద్ధించిన స్వాతంత్ర్య స్వేచ్ఛ వాయువులను జాగ్రత్తగా కాపాడుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఎన్నో దేశాలకు ఆదర్శంగా నిలుస్తున్న మన ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించుకోవాలని, రాజ్యాంగాన్ని రక్షించు కోవాలని పిలుపు నిచ్చారు. దేశంలో కులమత బేధాలు లేకుండా అందరూ సోదర భావంతో మెలగాలని ఆకాంక్షించారు. స్థానిక ఎన్టీఆర్ చౌరస్తాలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి, వ్యవసాయ మార్కెట్టులో ఛైర్మన్ కొత్తూరు మహేష్ ఆధ్వర్యంలో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ ప్రజా ప్రతినిధులు,



గ్రామశాఖ అధ్యక్షులు, మార్కెట్ కమిటీ సభ్యులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలు

**వేద న్యూస్, చొప్పదండి:**

చొప్పదండి ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం పట్టణ శాఖ అధ్యక్షులు వడ్లూరి శ్రీనివాస్ ఆధ్వర్యంలో 79వ స్వాతంత్ర దినోత్సవ కార్యక్రమాన్ని స్థానిక అంబేద్కర్ విగ్రహం వద్ద ఘనంగా నిర్వహించారు. ఇట్టి కార్యక్రమంలో చొప్పదండి శాసనసభ్యులు డాక్టర్ మేడిపల్లి సత్యం ముఖ్యఅతిథిగా హాజరై జెండా ఆవిష్కరణ చేసారు. ఇట్టి కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ కొత్తూరి మహేష్, వైస్ చైర్మన్ మునిగాల రాజేందర్, సింగిల్ విండో అధ్యక్షులు వెల్మ మల్లారెడ్డి, ఆత్మ అధ్యక్షులు గుర్రం రాజేందర్ రెడ్డి, ఎస్సై నరేష్ రెడ్డి, మాజీ కౌన్సిలర్ కొత్తూరి మహేష్, ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం మండల అధ్యక్షులు కడారి గంగరాజు, ప్రధాన కార్యదర్శి కళ్ళేపల్లి అరవింద్, గొల్లపల్లి మోహన్, కడారి రాజలింగం, మాజీ పట్టణ అధ్యక్షులు పెద్దెల్లి శ్రీనివాస్, మాజీ మండల అధ్యక్షులు కడారి శంకర్, ప్రజా ప్రతినిధులు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి, నిజనపురం చందు, పెరుమండ్ల గంగయ్య, గుంటి స్వరూప, ఆల్ ఇండియా అంబేద్కర్



# నగరంలో శ్రావణ శుక్రవార శోభా

**వేద న్యూస్, వరంగల్ టౌన్:**

వరంగల్ హంటర్ రోడ్డులో గల శ్రీ సంతోషిమాత ధ్యాన మందిర ఆలయంలో మూడవ శ్రావణ శుక్రవారం అత్యంత అత్యంత అత్యంత వైభోపేతంగా జరిగింది. ఆడపడుచుల%శీ%దరూ శ్రావణ మాసంలో ప్రతి శుక్రవారం నాడు ఉపవాసాలు ఉంటూ అత్యంత నిష్ఠతో భక్తి శ్రద్ధలతో అమ్మ వారిని పూజిస్తారని ఆలయ వ్యవస్థాపకురాలు ధారా రాజ్యలక్ష్మి అమ్మ చెప్పారు. కనులు పండుగగా పసుపూ -కుంకుమ, చీరే, గాజులను అమ్మ వారికి సమర్పిస్తూ తమ తమ కోర్కెలను నెరవేర్చుమని కోరుకుంటామని భక్తులు చెప్పడం జరిగింది. గుడికి వచ్చిన భక్తులతో ఆలయ ప్రాంగణం కిక్కిరిసిపోయింది.అనంతరం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో మహా అన్నధాన కార్యక్రమం నిర్వహించారు . ఈ కార్యక్రమంలో స్థానికులు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మ వారి కృపకు పాత్రులైయ్యారు.



# నం. 1గా తెలంగాణ

రైతుల విషయంలో ప్రభుత్వం రాజీ పడదు. రైతు భరోసా కింద ఎకరాకు రూ. 12 వేల చొప్పున జూన్ 16 న కేవలం 9 రోజుల్లో 9 వేల కోట్ల పెట్టుబడి సాయం అందించాం. దేశంలోనే అత్యధిక పంట పండించే దిశగా తెలంగాణ రైతాంగాన్ని ప్రోత్సహించామని గుర్తు చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా 7,178 కొనుగోలు కేంద్రాల ద్వారా చివరి గింజ వరకు ధాన్యం కొనుగోలు చేశాం. సన్నాలకు క్వింటాలుకు రూ. 500 బోనస్ ఇస్తున్నాం. రాష్ట్రంలో 29 లక్షల పంపుసెట్లకు 16,691 కోట్ల సబ్సిడీతో ఉచిత విద్యుత్ అందిస్తున్నాం. ఇవన్నీ రైతుల పట్ల, వ్యవసాయం పట్ల ప్రజా ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధిని తెలియజేస్తుంది. ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత రాష్ట్ర వ్యవసాయ చరిత్రను తిరగరాసి అన్నదాతల సంక్షేమానికి రూ. 1 లక్ష 13 వేల కోట్ల రూపాయలను ఖర్చు చేశామని తెలిపారు. పేదల సొంతింటి కలను నెరవేర్చడానికి తొలి విడతగా ప్రతి నియోజకవర్గంలో 3,500 ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం కోసం 22,500 కోట్లను వెచ్చిస్తున్నాం. ఎంతో శ్రమకోర్చి శాస్త్రీయమైన, ఎంతో లోతైన కసరత్తు చేసి సామాజిక తెలంగాణ సాధన కోసం స్థానిక సంస్థలు, విద్యా, ఉద్యోగాల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించే బిల్లులను శాసనసభ ద్వారా ఆమోదించాం. ఆ బిల్లులను కేంద్ర ప్రభుత్వం సత్వరం ఆమోదించాలని కోరుతున్నాం. అలాగే ఎస్సీ వర్గీకరణకు చట్టబద్ధత కల్పించి మా చిత్తశుద్ధిని నిరూపించుకున్నాం. సామాజిక తెలంగాణకు పునాది వేసిన రోజు ఫిబ్రవరి 4 వ తేదీని తెలంగాణ సోషల్ జస్టిస్ డే గా జరుపుకోవాలని నిర్ణయించామన్నారు. రాష్ట్రంలో మహిళా సంక్షేమానికి పెద్ద పీట వేస్తున్న ప్రభుత్వం కోటి మంది కోటీశ్వరులను చేయాలన్న లక్ష్యంతో అనేక కార్యక్రమాలు చేపట్టాం. ప్రభుత్వం బాధ్యతలు చేపట్టిన నాటి నుంచి అత్యంత పారదర్శకతతో, వివాదరహితంగా వివిధ పరీక్షలు నిర్వహించి 60 వేల ఉద్యోగాలను భర్తీ చేశాం. ప్రైవేటు రంగంలో లక్షలాది ఉద్యోగ అవకాశాలను కల్పించాం. యువత మాదక ద్రవ్యాల భారిన పడి జీవితాలను నాశనం చేసుకోకుండా వాటిని కఠినంగా అణిచి వేస్తున్నాం. చివరి ఆయకట్టు వరకు సాగునీరు అందించే ప్రణాళికలతో ప్రాజెక్టులకు లక్ష్యాలను నిర్దేశించుకుని ముందుకు వెళుతున్నాం. కృష్ణా, గోదావరి జలాల్లో రాష్ట్ర వాటాల సాధనలో రాజీ పడబోం. హైదరాబాద్‌లో హైడ్రాను ఏర్పాటు చేసిన తర్వాత 13 పార్కులను, 20 చెరువులను ఆక్రమణల నుంచి రక్షించింది. 30 వేల కోట్ల విలువ కలిగిన ప్రభుత్వ భూములను కాపాడగలిగింది.

తెలంగాణ బలం హైదరాబాద్. ఆ బలాన్ని మరింత బ్రాండింగ్ చేయడానికి పలు అంతర్జాతీయ ఈవెంట్లను నిర్వహించాం. మిస్ వరల్డ్, వరల్డ్ గ్లోబల్ ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్ సదస్సు, గ్లోబల్ రైస్ సమ్మిట్, బయో ఏషియా సదస్సు వంటివి నిర్వహించాం. గ్లోబల్ కేపబిలిటీ సెంటర్లకు హైదరాబాద్‌ను గమ్యస్థానంగా మార్చుకుంటున్నాం. శాంతి భద్రతలు రాష్ట్ర ప్రగతికి కీలక పాత్ర పోషిస్తాయి. తెలంగాణ అనేక అంతర్జాతీయ సదస్సులకు వేదికగా నిలిచి అత్యంత ప్రశాంత నగరంగా గుర్తింపు పొందుతుందంటే అందుకు మన పోలీసు వ్యవస్థ కారణం. వారికి అభినందనలు. తెలంగాణ పోలీసులకు దేశంలోనే ది బెస్ట్ అనే పేరుంది అని అన్నారు. అన్ని వేదికల నుంచి తెలంగాణ విజన్‌ను ప్రపంచానికి పరిచయం చేశాం. తెలంగాణ రైజింగ్ 2047 విజన్ డాక్యుమెంట్‌ను ఈ ఏడాది డిసెంబర్ లో ఆవిష్కరించబోతున్నాం. దేశ స్వాతంత్ర్యం సిద్ధించి శత వసంతాలు పూర్తి చేసుకుంటున్న 2047 నాటికి తెలంగాణను ప్రపంచంలో నెంబర్ వన్‌గా నిలబెట్టాలన్న విజన్‌తో నిరంతరం శ్రమిస్తున్నాం. భారతదేశ ముఖచిత్రాన్ని మార్చే గేమ్ ఛేంజర్ పాత్రలో తెలంగాణ కీలకంగా ఉండాలన్నదే మా సంకల్పం. మూసీ పునరుజ్జీవం ప్రాజెక్టు నుంచి తెలంగాణ గ్రామీణ వ్యవసాయ వికాసం వరకు విజన్‌లో స్పష్టమైన లక్ష్యాలను నిర్దేశించాం. రీజినల్ రింగ్ రోడ్డు, గ్రీన్ ఫీల్డ్ హైవేలు, డ్రైపోర్టు, మెట్రో విస్తరణ, ఔటర్ రింగ్ రోడ్డు నుంచి రీజినల్ రింగ్ రోడ్డును కలిపే రేడియల్ రోడ్లు, వరంగల్, ఆదిలాబాద్ విమానాశ్రయాల అభివృద్ధి, పారిశ్రామిక కారిడార్ల ఏర్పాటు వంటి లక్ష్యాలతో తెలంగాణ ముఖ చిత్రాన్ని సమూలంగా మార్చే ప్రణాళికే తెలంగాణ రైజింగ్ విజన్ డాక్యుమెంట్ అన్నారు. తెలంగాణ భవిష్యత్తును తీర్చిదిద్దడంలో ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ, యంగ్ ఇండియా స్పోర్ట్స్ యూనివర్సిటీలు పోషించే పాత్ర అద్వితీయంగా ఉంటుంది. ప్రతి అసెంబ్లీ నియోజకవర్గంలో 25 ఎకరాల విస్తీర్ణంలో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూళ్లు దేశ విద్యా రంగంలో గేమ్ ఛేంజర్లు కావడం ఖాయం. శూన్యం నుంచి దేశ ప్రయాణం మొదలైంది. ఉన్నత శిఖరాలే లక్ష్యంగా మన పెద్దలు ఈ దేశాన్ని ముందుకు నడిపించారు. ఈరోజు మనం చూస్తున్న ఆధునిక భారతం వెనుక 79 ఏళ్ల కఠోర శ్రమ, ఎందరో గొప్ప నాయకుల త్యాగం, చెమట, రక్తం ఉంది. ఈ విజయ ప్రస్థానంలో భాగస్వాములైన ప్రతి ఒక్కరికీ మనం రుణపడి ఉండాలి. వారందించిన విజయవంతంగా ముందుకు తీసుకెళ్లడం మనందరి కర్తవ్యం. ఆ బాధ్యతను నిర్వర్తించడంలో, ఆ స్ఫూర్తితో తెలంగాణలో ప్రజా ప్రభుత్వం పనిచేస్తుంది" అని ముఖ్యమంత్రి వివరించారు. ఈ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణా రావు,డీజీపీ జితేందర్ తో పాటు ప్రభుత్వ ఉన్నతాధికారులు, ప్రజలు పెద్దఎత్తున పాల్గొన్నారు. అనంతరం ప్రముఖ గాయకుడు రాహుల్ సిప్లిగంజ్ కి ఈ సందర్భంగా 1 కోటి రూపాయల ప్రోత్సహక చెక్కును ముఖ్యమంత్రి అందించారు.

# బాపూజీ విగ్రహాన్ని ఆవిష్కరించిన సతీష్ కుమార్



**వేద న్యూస్, సూర్యపేట ప్రతినిధి:**

సూర్యాపేట జిల్లా కేంద్రం కూడ రోడ్డు సెంటర్లో కొండ లక్ష్మణ్ బాపూజీ విగ్రహాన్ని ఘనంగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతదేశ ప్రజలందరికీ పద్మశాలి సంఘం కుల బంధువులందరికీ 79వ స్వతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేస్తు ఎందరో మహానుభావుల త్యాగఫలమే భారత దేశ స్వాతంత్రానికి కారణమన్నారు అందులో ముఖ్యంగా పద్మశాలి సంఘం ముద్దుబిడ్డ కొండా లక్ష్మణ్ బాపూజీ ఒకరన్నారు లక్ష్మణ్ బాపూజీ స్వతంత్ర పోరాటంలో క్విట్ ఇండియా ఉద్యమంలో పాల్గొని జైలు జీవితాన్ని కూడా గడిపారన్నారు. అలాగే తెలంగాణ స్వరాష్ట్రం కోసం తెలంగాణ ఉద్యమంలో కూడా బాపూజీ పాత్ర ఆయన సేవలు మరువలేనిది అన్నారు. అందుకే స్వతంత్ర దినోత్సవ సందర్భంగా అలాంటి మహానుభావుని విగ్రహాన్ని ఆవిష్కరించుకోవడం చాలా ఆనందంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి సంఘ నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.విడమ్ శరత్, కోశాధికారి మిట్ట కోల మధుబాబు, యువజన అధ్యక్షుడు మిట్ట కోల వెంకటేష్, కేతం రమేష్ పాల్గొన్నారు.

# ఘనంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలు

**వేద న్యూస్, ఇల్లంతకుంట :**

ఇల్లంతకుంట మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ యువజన కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షుడు అంతగిరి వినయ్ కుమార్ ఆధ్వర్యంలో పతాక ఆవిష్కరణ చేయడం జరిగింది. అనంతారం విద్యార్థులకు బక్స్ పంపిణి చేయడం జరిగింది. ఈ వేడుకల్లో మార్కెట్ కమిటి వైస్ చైర్మన్ఎలగందుల ప్రసాద్, డైరెక్టర్ తాట్ల వీరేశం , మచ్చ రాజేశం,మాజీ సర్పంచ్ కూనబోయిన బాలరాజు , మైనార్టీ అధ్యక్షుడు జమాల్ , ఫిషరీస్ చైర్మన్ జెట్టి మల్లేషం,పట్టణ అధ్యక్షుడు మామిడి నరేష్ , సినియర్ నాయకులు గోడుగు నర్సయ్య, ఓగ్గు రమేష్ , కాసుపాక రమేష్ , ఎలుక అనిల్ , నెరళ్ల విజయ్ , కాసుపాక సురేష్ ,ప్రజాప్రతినిధులు,మాజీ సర్పంలు , సీనియర్



కాంగ్రెస్ పార్టీ నాయకులు, పుర్ ప్రముఖులు, నాయకులు,మహిళ నాయకులు,విద్యార్థులు అధికారులు,వ్యాపారస్తులు, యువజన సంఘాల పాల్గొన్నారు.

# కోర్టు కాంప్లెక్స్ లో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

**వేద న్యూస్, కోరుట్ల ప్రతినిధి :**



మెట్ పల్లి కోర్టు కాంప్లెక్స్ లో శుక్రవారం 79 వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఉదయం సీనియర్ సివిల్ జడ్జి డి. నాగేశ్వర్ రావు పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఎందరో త్యాగనీయుల కృషి ఫలితంగా ఈనాడు మనం స్వాతంత్ర్య ఫలాల్ని అనుభవిస్తున్నామన్నారు. అనంతరం బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఆటల పోటిల్లో గెలుపొందిన విజేతలకు ఆయన బహుమతుల్ని అందజేశారు. ఈ వేడుకల్లో జూనియర్ సివిల్ జడ్జి నారం అరుణ్ కుమార్, బార్ అసోసియేషన్ అధ్యక్షులు కంతి మోహన్ రెడ్డి, ఉపాధ్యక్షులు తోగిటి రాజశేఖర్, ప్రధాన కార్యదర్శి పసునూరి శ్రీనివాస్, జాయింట్ కార్యదర్శి గజేల్లి రామదాసు, క్రీడా కార్యదర్శి బిగుర్ల శంకర్, ఈసి కార్యవర్గ సభ్యులు, బార్ అసోసియేషన్ సభ్యులు, కోర్టు సిబ్బంది మరియు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రసాద్ కుటుంబానికి ఆర్థిక సహాయం

**వేద న్యూస్, వేములవాడ :**

వేములవాడ పట్టణానికి చెందిన జర్నలిస్టు గర్దాస్ ప్రసాద్ గుండెపోటుతో ఇటీవల అకాల మరణం చెందారు. ఈ నేపథ్యంలో, శుక్రవారం వేములవాడ ప్రెస్ క్లబ్ సభ్యులు ప్రసాద్ కుటుంబానికి రూ.44 వేల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ సహాయాన్ని ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు మొహమ్మద్ రఫీ, జిల్లా అధ్యక్షుడు సయ్యద్ లాయక్ పాషా చేతుల మీదుగా కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా రఫీ మాట్లాడుతూ, ఆపద సమయంలో తోటి జర్నలిస్టు కుటుంబానికి అండగా నిలబడటం ప్రతి జర్నలిస్టు బాధ్యత అని పేర్కొన్నారు. ఎవరైనా కష్టాల్లో ఉన్నప్పుడు జర్నలిస్టులందరూ సమైక్యంగా ముందుకు రావాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్టు భాస్కర్ రెడ్డి పాశం, ప్రెస్ క్లబ్ ఉపాధ్యక్షుడు సయ్యద్ అలీ, ప్రధాన కార్యదర్శి జితేందర్, విష్ణు, రియాజ్‌తో పాటు పలు జర్నలిస్టులు పాల్గొన్నారు.



# బోయినిపల్లిలో ఘనంగా జాతీయ జెండా ఆవిష్కరణ



**వేద న్యూస్,బోయినిపల్లి:**

రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినపల్లి మండలం లో స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా ఎమ్మార్వో ఆఫీస్, ఎంపీడీఓ ఆఫీస్, పోలీస్ స్టేషన్, వ్యవసాయ మార్కెట్ యార్డ్,జిల్లా పరిషత్ పాఠశాల, ఆనంద్ విద్యానికేతన్ హై స్కూల్, అలాగే వివిధ రాజకీయ పార్టీ ల నాయకులు ఘనంగా జాతీయ జెండా ఆవిష్కరణ చేసి స్విట్స్ పంపిణి చేశారు.అనంతరం వారు మాట్లాడుతూ బ్రిటీష్ వారు వ్యాపారం కోసం మనదేశానికి వచ్చి 200 సం.మన దేశంలోనే తిష్ట వేసి,మన దేశాన్ని,ఆక్రమించుకొని మనల్ని అష్టకష్టాలు పెట్టి,మన శ్రమను దోచుకొని,మన దేశ సంపదను బ్రిటిష్ దేశానికి తరలించుకుంటున్న సందర్భంగా,మన దేశ సంపదను బ్రిటీష్ దేశానికి తరలించవద్దని,మన దేశం విడిచి వెళ్లాలని ఎంతో మంది మహాను బావులు పోరాటాలు చేసి ,పోరాటంలో వారి ప్రాణాలను,భార్య పిల్లలను,ఆస్తులను కోల్పోవడమే కాకుండా,చిత్రహింసలకు గురైనారని,ఏండ్ల తరబడి జైళ్లలో మగ్గినారని,బ్రిటిష్ వారి లాటీలకు, తూటాలకు ఎదురు నిలిచి 15 ఆగష్టు 1947 న మనకు స్వాతంత్ర్యాన్ని తెచ్చి పెట్టిన మహానుభావుల కృషిని,త్యాగాలను, ప్రజలు గుర్తు చేసుకోవాలని వారు కొనియాడారు.

# నెహ్రు నగర్ లో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

**వేద న్యూస్, కాజీపేట :**

ఆగస్టు 15 స్వాతంత్ర్య దినం పురస్కరించుకొని మడికొండ యూనియన్ బ్యాంక్ నెహ్రూ నగర్ కాలనీ లో 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలను తొలిసారిగా ప్రారంభించారు. ఈ సందర్భంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలను కాలనీవాసులు ఘనంగా నిర్వహించుకున్నారు. కాలనీ వాసులు మహాత్మ గాంధీ, అంబేద్కర్ చిత్రపటాలకు పూలమాలలు వేశారు. ఈ సందర్భంగా సీనియర్ నాయకులు బొజ్జ సమ్మయ్య యాదవ్ జెండాను ఆవిష్కరించారు. అనంతరం సమ్మయ్య యాదవ్ మాట్లాడుతూ ఎందరో మహానుభావుల కృషి ఫలితమే మన స్వాతంత్ర్యం అని, ఈ స్వాతంత్ర్యాన్ని మనము ఐక్యతతో పరిరక్షించుకుంటూ అందరూ ముందుకెళ్లాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాలనివాసులు రమేష్, రాజశేఖర్, శ్రీనివాస్, సారంగపాణి, శేఖర్, శివకుమార్, నజీర్, హరీష్, సనత్, రాజకుమార్, విద్యార్థులు, కాలనివాసులు, తదితరులు పాల్గొన్నారు.



వేద న్యూస్

శనివారం ఆగస్టు 16, 2025

# తల్లి కోల్పోవడం తీరని లోటు



**వేద న్యూస్,కొడిమ్యాల:**

జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండల సింగిల్ విండో చైర్మన్ మేనేని రాజనర్సింగరావు, తల్లి ఇటీవల మరణించగా, శుక్రవారం తుడి లచ్చయ్య, వారి నివాసానికి వెళ్లి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మృతికి ప్రగాఢ సంతాపం తెలియజేస్తూ, కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పి పరామర్శించారు. తల్లి కోల్పోవడం అనేది ఎవరికి అయినా తీరని పెద్ద లోటని, ఆ బాధ నుండి బయటపడటానికి సమయం పడుతుందని తుడి లచ్చయ్య, పేర్కొన్నారు. ఈ దుఃఖ సమయంలో వారి కుటుంబానికి తనవంతు పూర్తి సహకారం ఉంటుందని హామీ ఇచ్చారు. అనంతరం కోడిమ్యాల మండలం నాచుపల్లి గ్రామంలో ఆర్ఎంపీ వైద్యుడు ఇరికి ప్రసాద్ నూతన గృహప్రవేశ కార్యక్రమానికి తూడి లచ్చన్న హాజరై, ప్రసాద్ కుటుంబానికి శుభాకాంక్షలు తెలిపారు. గ్రామ పెద్దలు, ప్రజాప్రతినిధులు, బంధుమిత్రులు,తూడి లచ్చన్న యువసేన సభ్యులు, పాల్గొన్నారు.


# గౌడ సంఘం నూతన కార్యవర్గం ఎన్నిక



**వేద న్యూస్,బోయినిపల్లి:**

రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినిపల్లి మండలం తడగొండ గ్రామ శ్రీ రేణుక మాత గౌడ సంఘం నూతన కార్యవర్గం శుక్రవారం సమావేశం ఏర్పాటు చేసుకొని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా నాగుల ప్రశాంత్ గౌడ్, ఉపాధ్యక్షులు నేరెళ్ల అనిల్ గౌడ్, ప్రధాన కార్యదర్శి ఉయ్యాల తిరుపతి గౌడ్, కోశాధికారి ఉయ్యాల బాలాజీ గౌడ్, కార్యదర్శి జాగిరి లక్ష్మీపతి గౌడ్, కార్యవర్గ సభ్యులను ఎన్నుకున్నారు. అనంతరం వారు మాట్లాడుతూ నూతనంగా ఎన్నుకున్నందుకు ప్రతి సభ్యునికి కుల బాంధవులకు పేరుపేరునా ధన్యవాదాలు తెలుపుతూ సంఘం అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ ఉయ్యాల శ్రీనివాస్ గౌడ్, మాజీ అధ్యక్షులు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ జెండాను ఎగరవేసిన మాజీ ఎమ్మెల్యే



**వేద న్యూస్, హన్మకొండ.**

భారత రాష్ట్ర సమితి పార్టీ హనుమకొండ జిల్లా కార్యాలయంలో ప్రభుత్వ మాజీ చీఫ్ విప్ బీఆర్ఎస్ పార్టీ హనుమకొండ జిల్లా అధ్యక్షులు వినయ్ భాస్కర్ 79 వ స్వతంత్ర దినోత్సవాన్ని బీఆర్ఎస్ శ్రేణులతో కలిసి ఘనంగా నిర్వహించారు. భారతమాత,మహాత్మగాంధీ, చిత్రపటాలకు పూల మాలలు వేసి అనంతరం జాతీయ జెండాను ఎగురవేశారు. స్వాతంత్రం కోసం పోరాడిన మహాత్మా గాంధీజీ, సుభాష్ చంద్రబోస్,భగత్ సింగ్, చంద్రశేఖర్ ఆజాద్ వంటి ఎందరో తమ ప్రాణాలను లెక్కచేయకుండా దేశ స్వాతంత్ర్య%శీ% కోసం పోరాడారని చెప్పారు. దేశాభివృద్ధిలో యువత భాగం కావాలని అందరూ శాంతియుత మార్గంలో ప్రయాణించాలని పిలుపునిచ్చారు.

# భద్రకాళీ ఆలయంలో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

**వేద న్యూస్, వరంగల్ టౌన్:**



వరంగల్ నగరంలో గల ప్రముఖ పుణ్యక్షేత్రం అయినటువంటి భద్రకాళీ దేవస్థానంలో 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈవో రామల సునిత ఆధ్వర్యంలో జెండా ఎగరవేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆలయ ఈవో మాట్లాడుతూ ఎంతోమంది త్యాగధనుల ఫలితమే నేడు జరుపుకుంటున్న స్వతంత్ర దినోత్సవ సంబరాలు, వారి త్యాగాలను స్మరించుకుంటూ వారి ఆశయాలను కొనసాగిస్తూ సేవా భావంతో ముందుకు వెళ్ళాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఆలయ సూపరింటెండెంట్ విజయ్ కుమార్, ఆలయ ప్రధాన అర్చకులు బండారి శేషు,ఆలయ చైర్మన్ బండారి శివసుబ్రమణ్యం,దేవస్థాన డైరెక్టర్లు గదే శ్రావణ్ రెడ్డి,మోత్కూరి మయూరి-రాము,తొనుపునూరి వీరన్న,ఓరుగంటి పూర్ణ,గాండ్ల స్రవంతి, జారతి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# పరిపాలన చేతగాక కేసీఆర్‌పై అభాండాలు

'అంగట్లో అన్నీ ఉన్నా అల్లుడి నోట్లో శని' అన్నట్టు, ఈ రోజు ఆదాయం ఉంది, అద్భుతమైన రాష్ట్రం ఉంది, కేసీఆర్ వేసిన అద్భుతమైన ప్లాట్‌ఫామ్ ఉంది. కానీ ఈ కాంగ్రెస్ ప్రభుత్వానికి పాలన చేతకావడం లేదు. డబ్బులు కూడబెట్టుకొని ఢిల్లీకి మూటలు పంపాలన్న ఆలోచన తప్ప ప్రజలకు మంచి చేయాలన్న ఆలోచన రేవంత్ రెడ్డికి లేదు అని కేటీఆర్ విమర్శించారు. తలసరి ఆదాయంలో దేశంలో 12వ స్థానంలో ఉన్న తెలంగాణను నంబర్ వన్ స్థానానికి తీసుకొచ్చింది కేసీఆర్ నాయకత్వం కాదా? "నేను రాను బిడ్డో సర్కారు దవాఖానకు" అన్న అపనమ్మకాన్ని పోగొట్టి, ఆడబిడ్డలు సర్కారు దవాఖానాల్లో కేసీఆర్ కిట్లు తీసుకొని పండంటి బిడ్డలకు జన్మనిచ్చిన సంగతి వాస్తవం కాదా? మాతా శిశు మరణాలను తగ్గించి ఆరోగ్య రంగంలో 14వ స్థానం నుంచి మూడో స్థానానికి తెలంగాణ వచ్చిన మాట వాస్తవం కాదా? ఐటీ రంగం, పరిశ్రమలు, వ్యవసాయం, ఆరోగ్యం%ొ% ఇలా ఏ రంగం తీసుకున్నా కేసీఆర్ నాయకత్వం అద్భుతాలు సృష్టించింది. అలాంటి కేసీఆర్ గురించి మహేంద్ర సమగ్రంగా, అద్భుతంగా రాశారు. ఇందులో కేసీఆర్ బాల్యం, చదువు, రాజకీయాలు, ఉద్యమం, పదేళ్ల పాలన విజయాలు ఉన్నాయి. పదేళ్లు మనం శక్తియుక్తులన్నింటినీ తెలంగాణ నిర్మాణం మీద పెట్టాం. మనం చేసిన పోరాటాన్ని, తెలంగాణ గొప్పతనాన్ని చెప్పుకోలేకపోయాం. కాళోజీ, జయశంకర్, కేసీఆర్‌తో పాటు మరెందరో తెలంగాణ పోరాట యోధుల జీవిత చరిత్రలను నేటి యువతకు తెలిసేలా పుస్తకాలు, ఆడియో, వీడియో రూపాలను తీసుకురావాలి అని కేటీఆర్ సూచించారు.

# త్యాగాల చరిత్ర లేని బీజేపీ

మాట్లాడటం విడ్డూరంగా ఉందని అన్నారు. గాంధీ కుటుంబంపై బురద జల్లడమే పనిగా పెట్టుకున్నారని ధ్వజమెత్తారు. త్యాగాల చరిత్ర లేని బీజేపీ త్యాగాల కుటుంబంపై నిందలు వేయడమేమిటని ఆయన ప్రశ్నించారు.మోదీ, అమిత్ షా కుటుంబాల పెద్దలను అడిగితే గాంధీ కుటుంబం గొప్పతనం తెలుస్తుందని ఆయన అన్నారు. ధర్మం గురించి ఆలోచించే బీజేపీ నేతలకు వారసత్వం ఎలా ఉంటుందో తెలియదా అని నిలదీశారు. భర్త ఏ కులం అయితే భార్యది అదే కులం అవుతుందనే తెలివి లేదా అని చురక అంటించారు. సోనియా గాంధీ ఈ దేశానికి చెందిన మహిళే అని, ప్రజలు కూడా అంగీకరించారని చెప్పారు. రాజీవ్ గాంధీ చనిపోయాక సోనియా గాంధీ అజ్ఞాత జీవితం గడిపారని, ప్రజలు కోరితే ఆమె రాజకీయాల్లోకి వచ్చారని తెలిపారు. మనకు ఎమ్మెల్యే టిక్కెట్ ఇవ్వకపోతేనే కొట్లాడుతామని, అలాంటిది సోనియా, రాహుల్ గాంధీలు ప్రధాని పదవిని వదిలేశారని వెల్లడించారు. బీజేపీ నాయకులు ఇలాంటి త్యాగం చేయగలరా అని ప్రశ్నించారు. నిన్న మొన్న పుట్టిన వారు కూడా గాంధీ కుటుంబం గురించి మాట్లాడటం విడ్డూరంగా ఉందని అన్నారు. బీజేపీ నాయకులు సోనియా, రాహుల్ గాంధీ కాలి గోటికి కూడా సరిపోరని తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. వాజ్ పేయి, అద్వానీ హయాంలో నడిచినట్లుగా ఇప్పుడు బీజేపీ అలాంటి విలువలతో కొనసాగడం లేదని విమర్శించారు. దొంగ ఓట్ల కారణంగానే బీజేపీ మూడుసార్లు అధికారంలోకి వచ్చిందని జగ్గారెడ్డి అన్నారు. ఓట్ల చోరీ గురించి రాహుల్ గాంధీ మాట్లాడుతుంటే బీజేపీ నేతలకు తప్పు చేశామనే భయం మొదలైందని అన్నారు.



# ఈసీని మేనేజ్ చేస్తే అన్ని సీట్లే ఎందుకు వస్తాయి

**- తెలంగాణలో తిరంగా ర్యాలీలు ఘనంగా నిర్వహించారు - కేంద్ర మంత్రి బండి సంజయ్**

**వేద న్యూస్, హైదరాబాద్ :**



తెలంగాణలో తిరంగా ర్యాలీలు ఘనంగా నిర్వహించారని కేంద్ర హోమ్ శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ తెలిపారు. ఈ ర్యాలీలో విద్యార్థులు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారని చెప్పారు. అయితే కాంగ్రెస్ ప్రభుత్వం మూరత్వంతో జెండాలు ఎగురవేయనీయ లేదని ఆయన మండిపడ్డారు. శుక్రవారం హైదరాబాద్‌లో కేంద్ర మంత్రి బండి సంజయ్ విలేకర్లతో మాట్లాడుతూ.. ప్రధాని మోదీ వచ్చిన తరువాత ప్రతి ఒక్కరూ జెండా ఎగురవేసే కార్యక్రమాన్ని చేపట్టారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమం ప్రధాని మోదీ ఆలోచన అని పేర్కొన్నారు. మోదీ పాలనకు ముందు పరిస్థితి.. ఆ తర్వాత ఏమిటనేది ప్రజలు చూస్తున్నారని చెప్పారు. అవినీతి రహిత పాలన అందిస్తున్నారంటూ ప్రధాని మోదీపై ప్రశంసల వర్షం కురిపించారు. రెండు రాజ్యాంగాలు అవసరం లేదంటూ శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ పోరాటం చేశారని వివరించారు. ఓట్ల గల్లంతు విషయంలో ఎన్నికల సంఘానికి, బీజేపీకి, ప్రధాని మోదీకి ఏం సంబంధమంటూ ఆయన ప్రశ్నించారు దీనిపై ఫిర్యాదు చేస్తే.. ఈసీ చర్యలు తీసుకుంటుందన్నారు. ఎన్నికల సంఘాన్ని తాము మేనేజ్ చేసేలా ఉంటే 240 ఎంపీ సీట్లకు ఎందుకు పరిమితమవుతామంటూ ప్రతిపక్షాలను బండి సంజయ్ సూటిగా ప్రశ్నించారు. హైదరాబాద్ ఓల్డ్ సిటీలో ఒక్క ఇంట్లోనే 300 ఓట్లు ఉన్నాయని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. అయితే కాంగ్రెస్ వాళ్లు 60 ఏళ్ళు దేశాన్ని దోచుకున్నారని.. దీనిపై తాము మీరు రిగ్గింగ్ చేశారని ఎప్పుడైనా అన్నామా అంటూ ప్రశ్నించారు. కాంగ్రెస్ పార్టీ అగ్రనేత, ఎంపీ రాహుల్ గాంధీ వ్యవహారంతో కాంగ్రెస్ పార్టీ కుక్కలు చింపిన విస్తరి అయిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. బీహార్‌లో మీ పార్టీని నమ్మరని.. అక్కడ గెలిచేది బీజేపీనే అంటూ కాంగ్రెస్ పార్టీ అగ్ర నాయకత్వానికి ఈ సందర్భంగా స్పష్టం చేశారు.

ఇక మార్వాడీలు గో బ్యాక్ అనేది కొంతమంది కమ్యునిస్టులు, కాంగ్రెస్, బీఆర్ఎస్, ఎంఐఎం పార్టీలతో కలిసి నేతలు ఆడుతున్న నాటకమని ఆయన అభివర్ణించారు. గుజరాతీలు, మార్వాడీలు సంపద దోచుకునేందుకు రాలేదన్నారు. వారు వ్యాపారాలు చేసుకుని రాష్ట్ర సంపదను పెంచేందుకు వస్తున్నారని వివరించారు. దమ్ముంటే నగరంలో అక్రమంగా నివసిస్తున్న రోహింగ్యాల గురించి మాట్లాడాలంటూ రాజకీయ పార్టీలకు ఆయన సవాల్ విసిరారు. వాళ్ళ వల్లే బాంబు పేలుళ్లు జరుగుతున్నాయని ఆరోపించారు. మైనారిటీలు.. అన్ని వృత్తులలోని బీసీల పొట్ట కొడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. మార్వాడీలు ఎవరి ఉత్పత్తులు దోచుకోవడం లేదని పేర్కొన్నారు. ఇది ఒక కుట్ర అని ఆయన అన్నారు. హిందూ సమాజం జాగృతం అవుతుందని.. ఆ క్రమంలో రోహింగ్యాలు గో బ్యాక్ అని తాము అంటామని కేంద్ర మంత్రి బండి సంజయ్ స్పష్టం చేశారు.

Edited, Printed, Published and Owned by Lingabatthini Krishna Printed at Bhavani Enterprises, H.No 16-6-198/B, Perukawada, Warangal, 506002, Telangana State. Published at H.No. 17-3-180, Near Rama Swamy Temple, Warangal Dist, 506002 Telangana State. Editor : Lingabatthini Krishna, Phone : 9701923260. e-Mail : vedhanews22@gmail.com. RNI No : TELTEL/2022/83073